నవతెలంగాణ
నిజామాబాద్-కామారెడ్డి 1
శుక్రవారం 27 జనవరి 2023

మహమ్మదాబాద్‌లో బీరప్ప పండుగ



నవతెలంగాణ-జుక్కల్
మండలంలోని మహమ్మదాబాద్ గ్రామంలో సర్పంచ్ ఆధ్వర్యంలో బీరప్ప పండుగను గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామస్తులు బోనాలను తీసి ఊరేగింపు నిర్వహించారు. పోతరాజుల విన్యాసాలు ఆకట్టుకున్నాయి. అలాగే మహా అన్నదానం కార్యక్రమం ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో సర్పంచ్ లక్ష్మెట్టి సాయిలు, గ్రామపెద్దలు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు నోటు పుస్తకాలు పంపిణీ


నోటు పుస్తకాలు పంపిణీ చేస్తున్న దృశ్యం

నవతెలంగాణ-తాడ్వాయి
మండలంలోని సంగోజివాడి గ్రామంలో గణతంత్ర దినోత్సవం సందర్భంగా విద్యార్థులకు గ్రామానికి చెందిన ప్రవీణ్ నోట్ పుస్తకాలు, వెండి బిల్లలను పంపిణీ చేశారు. తన తండ్రి తెలుగు సంగయ్య జ్ఞాపకార్థం 80 మంది విద్యార్థులకు నోటు పుస్తకాలు, వెండి బిళ్ళలు అందించినట్టు ప్రవీణ్ తెలిపారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

కేంద్ర ప్రభుత్వం
హామీలను అమలు చేయాలి

- ఏఐకేఎస్ ఆధ్వర్యంలో భారీ ట్రాక్టర్, బైక్ ర్యాలీ


నిజామాబాద్‌సిటీ : బైక్ ర్యాలీ నిర్వహిస్తున్న రైతు సంఘం నాయకులు

నవతెలంగాణ-నిజామాబాద్ సిటీ/గాంధారి
కేంద్ర ప్రభుత్వం రైతులకిచ్చిన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేస్తూ ఉమ్మడి జిల్లాలో ఏఐకేఎస్ ఆధ్వర్యంలో భారీ ట్రాక్టర్, బైక్ ర్యాలీ చేపట్టారు. రైతు వ్యతిరేక మూడు చట్టాలను, విద్యుత్ సవరణ బిల్లు రద్దు చేయాలని సుమారు 13 నెలల కాలం పాటు రైతులు ఐక్యంగా ఎస్కేఎం నాయకత్వంలో పోరాటం చేసినందుకుగానూ.. 2021 డిసెంబర్ 9న కేంద్ర ప్రభుత్వం అధికారికంగా ఎస్కేఎం రైతు నాయకులతో చర్చలు జరిపి రాతపూర్వక హామీలు ఇచ్చిందని.. ఆ హామీలను అమలు చేయాలని డిమాండ్ చేస్తూ ఎస్‌కేఎం(సంయుక్త కిసాన్ మోర్చా) జాతీయ కమిటీ పిలుపులో భాగంగా ఏఐకేఎస్ ఆధ్వర్యంలో ర్యాలీ చేపట్టారు. అందులో భాగంగా నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని ఐటీఐ గ్రౌండ్ నుంచి ట్రాక్టర్లు, ద్విచక్రవాహనాలతో వందలాదిమందితో పెద్ద బజార్, స్టేషన్ రోడ్, మీదుగా ధర్నా చౌక్‌కు చేరుకుని అక్కడ బహిరంగ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అఖిల భారత ప్రగతిశీల రైతు సంఘ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వి.ప్రభాకర్, తెలంగాణ రాష్ట్ర రైతు సంఘ నాయకుడు కె.భూమయ్య మాట్లాడుతూ.. మోడీ రైతు వ్యతిరేక విధానాలు జరిపి గడిచిన 8 సంవత్సరాల కాలంలో లక్షలాది మంది రైతు ఆత్మహత్యలను ప్రోత్సహించాడని ఆవేదన వ్యక్తం చేశారు. ఎన్నికల ప్రణాళికలను, ఎన్నికల సభల్లోనూ రైతుకు రెండింతల ఆదాయం తెచ్చిపెట్టే విధానాలను అమలు చేస్తామని హామీల వర్షం కురిపించారు తప్పా నిండు పార్లమెంట్‌లో రైతు వ్యతిరేక 3 చట్టాలను దొంగచాటుగా కార్పొరేట్ శక్తులకు దోచిపెట్టే విధంగా తీసుకొచ్చారని గుర్తు చేశారు. ఈ చట్టాలను రద్దు చేయాలని ఐక్య ఆందోళన జరుపుతుంటే, ఈ ఆందోళన అంతా విదేశీ శక్తులు, నడుపుతున్నాయని భట్టా కాల్చి మీద పడేసిన మోడీ, నిర్బంధాల ద్వారా తూటాల ద్వారా ఉద్యమాన్ని విచ్చిన్నానికి పూనుకున్నాడని, రైతు ఐక్య పోరాటం ముందు మోడీ, షా సర్కారులు తలవంచక తప్పలేదని గుర్తు చేశారు. ఉద్యమ నాయకత్వానికి ఇచ్చిన హామీలను వెంటనే నెరవేరుస్తామని, రాసి ఇచ్చిన పత్రం చెత్తబుట్టలో కలిపే విధంగా అనేక కుట్రలు కుతంత్రాలు చేసి, రైతులు నమ్మే విధంగా మూడు చట్టాలు రద్దు చేస్తున్నట్టు ప్రకటించి, రూపం మార్చి దొడ్డి దారిన కార్పొరేట్ శక్తులకు అనుకూలమైన విధానాలను అమలు చేస్తూ రైతు వ్యతిరేకంగా వ్యవహరిస్తున్నారని అన్నారు. 2021 డిసెంబర్ 9న ఇచ్చిన హామీలు అమలు చేయాలని, లేనియెడల ఐక్యంగా ఉద్యమం తీవ్రతరం దాల్చే కర్తవ్యం రూపొందిస్తామని హెచ్చరించారు. రైతు పోరాటంలో అమరులైన కుటుంబాలకు ఆర్థిక సాయం అందిస్తారని ఇచ్చిన హామీని, ఆ సందర్భంలో పెట్టిన కేసులు అన్నిటిని రద్దు చేయాలని, లకింపూర్ ఘటనకు పూర్తిగా కారకుడైన సహాయక మంత్రి అజయ్ మిశ్రను బర్తరఫ్ చేయాలని డిమాండ్ చేశారు. 8 మందిని పొట్టన పెట్టుకున్న కుమారుడితో సహా అందరినీ కఠినంగా శిక్షించాల్సింది పోయి సుప్రీంకోర్టును ప్రభావితం చేసి బెయిల్ మంజూరు చేయించి రైతులను చంపేయవచ్చని భరోసా కల్పించే ఈ బీజేపీ పాలన వ్యతిరేకించాలని రైతాంగాన్ని కోరారు. కార్యక్రమంలో తెలంగాణ రైతు సంఘం నాయకులు వెంకటేష్, అఖిల భారత రైతు కూలీ సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి బి.భాస్కర్, నాయకులు వై.రాజేశ్వర్, అఖిల భారత రైతు కులీ సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి వేల్పూర్ భూమయ్య, అఖిలభారత ప్రగతిశీల రైతు సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి బి.దేవారం, సీపీఐ జిల్లా కార్యదర్శి సుధాకర్, సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి రమేష్‌బాబు, బి.గంగారెడ్డి, గుమ్ముల గంగాధర్, శివ తదితరులు పాల్గొని ప్రసంగించారు.


గాంధారి : బైక్ ర్యాలీలో పాల్గొన్న నాయకులు

ఎన్నికల్లో హామీలను అమలు చేయాలి : ఏఐకేఎస్ రైతు సంఘం జిల్లా కార్యదర్శి మోతి రామ్ నాయక్

గాంధారి : తెలంగాణ రైతు సంఘం, తెలంగాణ గిరిజన సంఘం, మహిళా సంఘం ఆధ్వర్యంలో మండల కేంద్రంలో బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఏఐకేఎస్ జిల్లా కార్యదర్శి మోతిరాం నాయక్ మాట్లాడుతూ.. రైతులకు మద్దతు ధర ఇవ్వాలని.. భూమిలేని నిరుపేదలకు మూడెకరాల చొప్పున పంపిణీ చేయాలన్నారు. విద్యుత్ సవరణ బిల్లును రద్దు చేయాలని, పోడు భూములకు పట్టాలు ఇవ్వాలన్నారు. ఉపాధి హామీలో భాగంగా 200 రోజులు పని కల్పించి రోజు కూలీ రూ.600 ఇవ్వాలని డిమాండ్ చేశారు. ప్రతినెలా బిల్లులు కూలి అకౌంట్‌లో వెయ్యాలన్నారు. రైతులకు బ్యాంకు రుణమాఫీ చేయాలని కొత్త రుణాలు వెంటనే ఇవ్వాలన్నారు. మతుసంగెం సర్వేనెంబర్ 119, 175లో పడావుగా ఉన్న ఇప్పుడు సాగులోకి తెచ్చుకుంటున్న రైతులకు వెంటనే పంచి పెట్టాలని, దానికి కరెంటు, నీటి వసతులు కల్పించాలని డిమాండ్ చేశారు. జిల్లాలో వేల ఎకరాల ప్రభుత్వ భూములు దొరల ఆధీనంలో ఉన్నాయని, కావున వెంటనే బయటకు తీసి భూమిలేని నిరుపేదలకు పంచాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. స్వాతంత్ర్యం వచ్చి 75 ఏండ్లు అవుతున్నా ఎక్కడ వేసిన గొంగడి అక్కడే ఉంది తప్పా పేదలలో ఎటువంటి మార్పు లేదన్నారు. ఉన్నోడు మరింత ఉన్నోడుగా మారుతున్నారని.. లేనివాడు అప్పుల్లో కూరుకుపోతున్నారని, తద్వారా ఆత్మహత్యలు చేసుకుంటున్నారని అన్నారు. కార్యక్రమంలో జిల్లా నాయకులు కమ్మరి సాయిలు, ప్రకాష్, మధు, సరాప్ కిషన్‌రావు, సర్పంచ్ లక్ష్మీ రైతు సంఘం జిల్లా నాయకులు రాములు, భానుచందర్, మాన్సింగ్ నాయక్, మల్లేష్, శ్రీలత తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ పథకాలతో
రైతులకు మేలు

- గణతంత్ర దినోత్సవ వేడుకల్లో కలెక్టర్ నారాయణరెడ్డి


ప్రశంసాపత్రాలను అందజేస్తున్న కలెక్టర్, జిల్లా జడ్జి తదితరులు

నవతెలంగాణ-నిజామాబాద్ సిటీ
రైతుబీమా, రైతుబంధు పథకాలు రైతులకు ఎంతో మేలు చేస్తున్నాయని కలెక్టర్ నారాయణరెడ్డి అన్నారు. గురువారం గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని నిజామాబాద్ సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలో రిపబ్లిక్ డే వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ సి.నారాయణరెడ్డి త్రివర్ణ పతాకాన్ని ఆవిష్కరించి, పోలీసుల గౌరవ వందనం స్వీకరించారు. వివిధ శాఖల ద్వారా జిల్లాలో అమలవుతున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు, సాధించిన ప్రగతి గురించి కీలక ఉపన్యాసం చేశారు. జెడ్పీ చైర్మన్ దాదన్నగారి విఠల్ రావు, ఎమ్మెల్సీ డి.రాజేశ్వర్, నగర మేయర్ నీతూకిరణ్, జిల్లా జడ్జి కె.సునీత, పోలీస్ కమిషనర్ కేఆర్.నాగరాజు, నుడా చైర్మన్ ప్రభాకర్ రెడ్డి, అదనపు కలెక్టర్‌లు చంద్రశేఖర్, చిత్రామిశ్రా, ఆయా శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా అధికారులు, పుర ప్రముఖులు కలెక్టర్‌ను కలిసి పరస్పరం గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఉత్తమ సేవలు అందించిన ఉద్యోగులకు కలెక్టర్ ప్రశంసాపత్రాలు బహూకరించారు. వివిధ శాఖల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన స్టాల్స్‌ను తిలకించారు.

కనువిందు చేసిన చిన్నారుల సాంస్కృతిక ప్రదర్శనలు..

ధరణి దండాలమ్మ అని పాటతో విద్యార్థులు నృత్యం చేస్తూ నా సందర్భంలో భూమి మట్టి ప్రకృతిని పరవశించే విధంగా ఒకరు పచ్చని పైరుతో నవభారతంలో ఎంతో అవసరం అనే విధంగా మరొక నృత్య ప్రదర్శనతో విద్యార్థులు అంత సందడిగా మారింది. రిపబ్లిక్ డే వేడుక సందర్భంగా చిన్నారుల సాంస్కృతిక ప్రదర్శనలు ఆహూతులను అలరింపజేశాయి. ఎదనిండా దేశభక్తి భావాన్ని నింపుకుని తమ ప్రదర్శనలతో గణతంత్ర దినోత్సవ వేడుకలకు వన్నెలద్దారు. ప్రభుత్వ రెసిడెన్షియల్ పాఠశాలలకు చెందిన బాలబాలికలు మేరా భారత్ మహాన్ గేయంపై చూడచక్కని నృత్య రీతులను అలవోకగా ప్రదర్శిస్తూ ఔరా అనిపించారు. వందేమాతరం గేయంపై వసుధ ఇంపీరియల్ పీపుల్ స్కూల్ విద్యార్థులు 130 మందితో, ధరణీ దండాలమ్మ గీతంపై అభ్యాస హైస్కూల్ చిన్నారులు 200 మంది, 'శాంతినికేతన గీతం.. ఇది సబర్మతీ సంకేతం' గేయంపై విజయ్ హైస్కూల్ బాలబాలికలు 520 మంది విద్యార్థులు ఏకరూప దుస్తులు ధరించి తమ అభినయంతో అలరింపజేశారు. ఇందల్వాయి కేజీబీవీ విద్యార్థినులు 'చూడాచక్కాని తల్లి... చుక్కల్లో జాబిల్లి' జానపద గేయంపై చేసిన నృత్య ప్రదర్శన ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ఈ సందర్భంగా చిన్నారులను కలెక్టర్‌తో పాటు ఇతర అతిథులు, జిల్లా ఉన్నతాధికారులు వారి వద్దకు వెళ్లి ప్రత్యేకంగా అభినందించారు. ఈ వేడుకల్లో అన్ని శాఖలకు చెందిన అధికారులు, సిబ్బంది, స్వాతంత్ర్య సమరయోధులు, ప్రజలు, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

హాజరుకాని ప్రజాప్రతినిధులు..

జిల్లాలోని పలువురు ఎమ్మెల్యేలు, ఇతర ప్రజాప్రతినిధులు ప్రోటోకాల్ ప్రకారం.. గణతంత్ర దినోత్సవాలకు హాజరుకావాల్సి ఉన్నా.. హాజరు కాలేదు. ప్రభుత్వ కార్యక్రమాలు, ప్రధానంగా గణతంత్ర దినోత్సవానికి హాజరుకాకపోవడం పట్ల పలువురు విస్మయం వ్యక్తం చేస్తున్నారు.



ధ్వజంతో అలరిస్తున్న విద్యార్థులు


జెండా ఎగురవేస్తున్న కలెక్టర్

దోమకొండ గడిలో వైభవంగా
మన సంస్కృతి మేళా


ప్రదర్శనలు పరిశీలిస్తున్న అదనపు కలెక్టర్

నవతెలంగాణ-దోమకొండ
గడి కోటలో గణతంత్ర దినోత్సవ సందర్భంగా మన సంస్కృతి మేళా కార్యక్రమం నిర్వహించడం గొప్ప విశేషమని అడిషనల్ కలెక్టర్ వెంకటేష్ ధోత్రే అన్నారు. గురువారం మండల కేంద్రంలోని గడికోట ట్రస్ట్ ఆధ్వర్యంలో మన సంస్కృతి మేళా కార్యక్రమాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గణతంత్రం దినం సందర్భంగా గడికోట ట్రస్ట్ ఆధ్వర్యంలో మన సంస్కృతి మేళ అంగరంగ వైభవంగా నిర్వహిస్తున్నారని వివరించారు. మన సంస్కృతి మేళాలో మన సంప్రదాయ ఆచారాలు, కట్టుబాట్లను విజ్ఞాన సాంకేతిక అంశాలను, ఆయా పాఠశాల విద్యార్థులు తయారు చేసిన వివిధ కళ, సాంకేతిక ప్రదర్శనలు ఆకట్టుకునేలా ఉన్నాయని అభినందించారు. వివిధ స్వచ్ఛంద సంస్థలు ఏర్పాటు చేసిన సుమారు 50కి పైగా వివిధ అంశాలపై స్టాళ్ల ప్రదర్శనలు చేనేత వస్త్రాలు తయారీ, సేంద్రియ వ్యవసాయం, ఐకేపీ ఆధ్వర్యంలో వంట కాలు, పచ్చడిలు, వివిధ ప్రదర్శనలతో ప్రజలకు అవగాహన వస్తుందన్నారు. ప్రజలను ఆహుతులను మన సంస్కృతి మేళాలో ఏర్పాటు చేసిన స్టాళ్ల విశేషంగా ఆకట్టుకున్నాయి. జీవన విధానాలు సృజనాత్మకత విద్యార్థుల సరికొత్త ఆలోచనలు పర్యావరణం ఇతర అనేక సామాజిక అంశాలపై విద్యార్థులు వివిధ సంస్థలు ప్రదర్శన చేపట్టారు. ఆయా పాఠశాలల విద్యార్థిని విద్యార్థులు యువకులు వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు, ప్రదర్శించి అందరి చేత ప్రశంసలు అందుకున్నారు. అనంతరం బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో ఎంపీపీ కానుగంటి శారద నాగరాజు, జెడ్పీటీసీ తీగల తిరుమల గౌడ్, సర్పంచ్ నల్లపు అంజలి శ్రీనివాస్, ఎంపీటీసీలు, వార్డ్ మెంబర్‌లు, ట్రస్ట్ మేనేజర్ బాబ్జి తదితరులు పాల్గొన్నారు.


తడిపొడి పద్ధతి వరిసాగు విధానాన్ని తెలుసుకుంటున్న అదనపు కలెక్టర్

మహనీయులను స్మరించుకోవాలి


జెండాను ఆవిష్కరిస్తున్న కలెక్టర్


ఎట్ హోం కార్యక్రమంలో మాట్లాడుతున్న కలెక్టర్

నవతెలంగాణ-కామారెడ్డి టౌన్
స్వాతంత్ర్యం కోసం పోరాడిన ఎందరో మహనీయులను, త్యాగమూర్తులను, రాజ్యాంగ నిర్మాతలను స్మరించుకోవాల్సిన అవసరం ఉందని జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ అన్నారు. కామారెడ్డి సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం వద్ద గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని జాతీయ జెండాను కలెక్టర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు.. జిల్లాను అన్ని రంగాల్లో అభివృద్ధి చేయడానికి ప్రజాప్రతినిధులు, అధికారులు సమన్వయంతో పని చేయాలని కోరారు. జిల్లా అభివృద్ధికి అధికారులు తోడ్పాటు అందించాలని పేర్కొన్నారు. జిల్లా అధికారులకు, ప్రజలకు గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా పోలీసుల గౌరవ వందనం స్వీకరించారు. కార్యక్రమంలో జడ్పీ చైర్‌పర్సన్ శోభ, వైస్ చైర్మన్ ప్రేమ్‌కుమార్, ఎస్పీ శ్రీనివాస్‌రెడ్డి, జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ వెంకటేష్ ధోత్రే, జిల్లా రెవెన్యూ కలెక్టర్ చంద్రమోహన్, శిక్షణ కలెక్టర్ శివేంద్ర ప్రతాప్, అడిషనల్ ఎస్పీ అన్యోన్య, వివిధ శాఖల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

క్యాంపు కార్యాలయంలో ఎటు హోమ్..

కలెక్టర్ క్యాంప్ కార్యాలయంలో గురువారం ఎట్ హోమ్ కార్యక్రమం నిర్వహించారు. జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ మాట్లాడారు. ప్రజల సమస్యలను ఎప్పటికప్పుడు అధికారులు పరిష్కరించాలని తెలిపారు. ఎస్పీ శ్రీనివాస్‌రెడ్డి, జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ వెంకటేష్ ధోత్రే, జిల్లా రెవెన్యూ అదనపు కలెక్టర్ చంద్రమోహన్, శిక్షణ కలెక్టర్ శివేంద్ర ప్రతాప్, అడిషనల్ ఎస్పీ అన్యోన్య టీఎన్జీవోస్ జిల్లా అధ్యక్షుడు నరాల వెంకట్‌రెడ్డి, కార్యదర్శి బి.సాయిలు, జిల్లా స్థాయి అధికారులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ గెలుపే లక్ష్యంగా పనిచేస్తాం


జెండావిష్కరిస్తున్న మదన్‌మోహన్

నవతెలంగాణ-ఎల్లారెడ్డి
గడప గడపకూ కాంగ్రెస్ పార్టీ కార్యక్రమం ద్వారా ప్రతి ఒక్కరినీ కలిసి కాంగ్రెస్ పార్టీ గెలుపే లక్ష్యంగా పని చేస్తామని టీపీసీసీ వైస్ ప్రెసిడెంట్ మదన్ మోహన్ అన్నారు. గురువారం ఎల్లారెడ్డి పట్టణ కేంద్రంలోని కాంగ్రెస్ కార్యాలయంలో గణతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎల్లారెడ్డిలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో విలేకర్ల సమావేశం నిర్వహించారు. అనంతరం మాట్లాడుతూ.. నియోజకవర్గంలో ఎన్నో పెండింగ్ పనులు ఉండేవని..

కాంగ్రెస్ పార్టీ తరుపున పోరాటం చేస్తే సమస్యలు పరిష్కార మయ్యాయన్నారు. 30 సంవత్సరాలుగా ఎల్లారెడ్డి నియోజకవర్గం వెనుకబడి ఉందని ఎల్లారెడ్డి నియోజకవర్గ అభివృద్ధి కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమని అన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు వైఫల్యాలను ప్రజల్లోకి తీసుకెళ్లడానికి హాత్ సే హాత్ జోడో కార్యక్రమం చేపడుతున్నట్టు మదన్ మోహన్ తెలిపారు.

కామారెడ్డి అదనపు కలెక్టర్ వాహనంపై
పెండింగ్ చాలన్లు

నవతెలంగాణ-కామారెడ్డిటౌన్
కామారెడ్డి జిల్లా అదనపు కలెక్టర్ వాడుతున్న వాహనంపై 9 చాలన్లు పెండింగ్‌లో ఉన్నాయి. స్పీడ్ బ్రేకర్ వల్ల సామాన్య ప్రజలకు కాకుండా, అధికారులకు కూడా చాలన్లు పడుతున్నాయనేందుకు ఇదే నిదర్శనం. గత సంవత్సరం నుంచి అదనపు కలెక్టర్ వాడుతున్నా వాహనంపై చాలన్లు పడినా.. అవి పెండింగ్‌లోనే ఉన్నాయి. కామారెడ్డి జిల్లా అదనపు కలెక్టర్ చెందిన కారుపై తొమ్మిది చానళ్ల పడ్డాయి. కాగా సుమారు రూ.9315 ఫైన్ పడింది. 15-02-22న భిక్కనూర్ ఎంట్రీ, 15-4-22 తేదీన రామయంపేట్, 15-6-22 చేగుంట పరిధిలో, 11-8-22 హైదరాబాద్ షామీర్‌పేట్ ప్రాంతంలో, 3-10-22 చేగుంట వడియారం ప్రాంతంలో, 3-10-22 భిక్కనూర్ ఎగ్జిట్ ప్రాంతంలో, 29-12-22 మాచారెడ్డి లక్ష్మీ రావు పల్లి ప్రాంతంలో, 03-01-23 రామయంపేట్ ధర్మారం ప్రాంతంలో పడిన మొత్తం 9 చాలన్లు పెండింగ్‌లో ఉన్నాయి. కాగా ఈ చాలన్లపై పోలీసు అధికారులు ఏ విధంగా స్పందిస్తారో వేచి చూడాల్సిందే.

సమస్యలు పరిష్కరించాలి

- తహసీల్దార్‌కు వినతి



తహసీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా చేస్తున్న దృశ్యం

నవతెలంగాణ-రెంజల్
మధ్యాహ్న భోజన ఏజెన్సీ కార్మికుల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ గురువారం మధ్యాహ్న భోజన కార్మిక సంఘం ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించి తహసీల్దార్ రామచందర్‌కు వినతిపత్రాన్ని అందజేశారు. గత సంవత్సరం సీఎం కేసీఆర్ కార్మికులకు రూ.3000 వేతనం ఇస్తామని ప్రకటించి ఇంతవరకు ఇవ్వకపోవడం శోచనీయమని జిల్లా అధ్యక్షురాలు లక్ష్మీ అన్నారు. కోడిగుడ్లను ప్రభుత్వమే సప్లై చేయాలని డిమాండ్ చేశారు. కార్మికులకు ప్రభుత్వం ఉద్యోగ భద్రత కల్పించి, పీఎఫ్, ఈఎస్ఐ సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో కార్మికులు సుమేధ, సాయిలు, బాగమ్మ తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ పార్టీ క్యాలెండర్ ఆవిష్కరణ

నవతెలంగాణ-భిక్కనూర్
మండలంలోని బస్వాపూర్ గ్రామంలో బీఆర్ఎస్ పార్టీ నూతన సంవత్సర 2023 క్యాలెండర్‌ను గురువారం ఆవిష్కరించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ గ్రామ అధ్యక్షుడు సిద్ధరామిరెడ్డి, రైతు సమన్వయ సమితి గ్రామ అధ్యక్షుడు మల్లేష్ మల్లారెడ్డి, మార్కెట్ కమిటీ డైరెక్టర్ బుర్రి గోపాల్, ఉప సర్పంచ్ బిక్షపతి, పార్టీ నాయకులు బాలా గౌడ్, నరసింహారెడ్డి, స్వామి, మల్లేశం, రాజిరెడ్డి, మధుసుదన్, తదితరులు పాల్గొన్నారు.

తపాలా శాఖలో భారీగా పెరిగిన వడ్డీ రేట్లు

అసిస్టెంట్ సూపరింటెండెంట్ సురేఖ



నవతెలంగాణ-ఆర్మూర్

తపాలా శాఖలో కొత్త వడ్డీ రేట్ల తో ఈ నెల 28 న అన్ని పోస్టల్ బ్రాంచ్ లలో స్పెషల్ డ్రైవ్ నిర్వహించడం జరుగుతుందని తపాల అసిస్టెంట్ సూపరింటెండెంట్ యాపారు సురేఖ గురువారం తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మాట్లాడుతూ... తపాలా శాఖ పలు పథకాలపై భారీగా వడ్డీ రేట్లు పెంచిందని, 28 జనవరి నుండి మార్చి 31 వరకు ఈ వడ్డీ రేట్లు వర్తించనున్నాయన్నారు. కొత్తవడ్డీ రేట్లతో ఈ నెల 28 నుండి 30 వరకు నిజామాబాద్, కామారెడ్డి జిల్లాల్లోని అన్ని తపాల కార్యాలయాలలో స్పెషల్ డ్రైవ్ కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు.

మమతకు జిల్లాస్థాయి ఉత్తమ ఆరోగ్య కార్యకర్త అవార్డు



నవతెలంగాణ-డిచ్‌పల్లి

ఇందల్ వాయి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోనీ లోలం ఉపకేంద్రం లో ఆరోగ్య కార్యకర్తగా పనిచేస్తున్న మమత జిల్లాస్థాయి ఉత్తమ ఆరోగ్య కార్యకర్తగా ఎన్నికైంది. అన్ని కార్యక్రమాల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచినందుకు ఉత్తమ ఆరోగ్య కార్యకర్తగా జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ సుదర్శనం గురువారం అవార్డు, ప్రశంస పత్రం అందుకున్నారు. ఇందల్‌వాయి ఆస్పత్రి సిబ్బంది మమత ను అభినందించి శుభాకాంక్షలు తెలిపారు.

వేర్వేరు ప్రమాదాల్లో ముగ్గురు మృతి

- ద్విచక్ర వాహనాన్ని ఢీ కొట్టిన లారీ
- వ్యక్తి మృతి, మరొకరికి తీవ్రగాయాలు
- రైలునుంచి పడి యువకుడు దుర్మరణం

నవతెలంగాణ-విలేకరుల బృందం

వేర్వేరు ప్రమాదాల్లో ముగ్గురు మృతిచెందాడు. రోడ్డుప్రమాదాల్లో ఇద్దరు మృతిచెందగా ఒకరు గాయపడ్డారు. రైలు నుంచి పడి యువకుడు దుర్మరణం పాలయ్యాడు.

భిక్కనూర్: ద్విచక్ర వాహనాన్ని ఢీ కొట్టిన ఘటనలో వ్యక్తి మరణించిన సంఘటన మండలంలోని 44వ జాతీయ రహదారిపై గురువారం చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం... మెదక్ జిల్లా నిజాంపేట్ మండలం నార్లపూర్ గ్రామానికి చెందిన బొంది లింగం (45), లలిత భార్యాభర్తలిద్దరూ తమ వ్యక్తిగత పనుల నిమిత్తం భిక్నూర్ పట్టణానికి ద్విచక్ర వాహనంపై వస్తుండగా కామారెడ్డి నుండి హైదరాబాద్ వైపు వెళ్తున్న లారీ అతి వేగంగా, అజాగ్రత్తగా నడిపి ద్విచక్ర వాహనాన్ని ఢీకొనడంతో వాహనంపై ఉన్న లింగం అక్కడికక్కడ మరణించగా, లింగం భార్య లలితకు తీవ్ర గాయాలు అయ్యాయి. లలితను చికిత్స నిమిత్తం కామారెడ్డి ఏరియా హాస్పిటల్ తరలించారు. ఈ మేరకు మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం కామారెడ్డి ఏరియా ఆస్పత్రికి తరలించి కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు సబ్ ఇన్‌స్పెక్టర్ ఆనంద్ గౌడ్ తెలిపారు.

రోడ్డు ప్రమాదంలో యువకుడు మృతి

కంఠేశ్వర్:నగరంలోని 6వ పోలీస్ స్టేషన్ పరిధిలో రోడ్డు ప్రమాదంలో యువకుడు మృతి చెందాడు. ఆరవ పోలీస్ స్టేషన్ ఎస్ఐ సాయికుమార్ వివరాల ప్రకారం.. ఎడపల్లి మండలంలోని జాన్కంపేట్ గ్రామానికి చెందిన రమేష్ (27) నిజామాబాద్ నుంచి జాన్కంపేట్‌కు వెళుండగా సారంగాపూర్ ప్రాంతంలో బైక్‌ను లారీ ఢీకొంది. రమేష్ కు తీవ్రమైన గాయాలు కావడంతో చికిత్స నిమిత్తం ఆస్పత్రికి తరలించగా చికిత్స పొందుతూ మరణించాడు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు ఎస్ఐ తెలిపారు.

రైలు నుంచి పడి గుర్తుతెలియని యువకుడు..

రైలు నుంచి పడి గుర్తు తెలియని వ్యక్తి మృతి చెందాడని రైల్వే పోలీస్ ఎస్ఐ ప్రణయ్ గురువారం తెలిపారు. నిజామాబాద్ నగరంలోని అర్సపల్లి వద్ద నడుస్తున్న రైలు నుండి గుర్తుతెలియని వ్యక్తి పడి మృతి చెందాడు. మృతుడి వయసు 20 నుంచి 25 సంవత్సరాల వరకు ఉంటుందని అన్నారు. ఘటనపై కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై వెల్లడించారు.



భిక్కనూర్ : రోడ్డుప్రమాదంలో మృతిచెందిన లింగం

బాలికతో అసభ్యకరంగా ప్రవర్తించిన టీచర్

- రెండో పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసిన కుటుంబ సభ్యులు
- టీచర్‌పై కేసు నమోదు

నవతెలంగాణ-కంఠేశ్వర్

బాలికపై అసభ్యకరంగా ప్రవర్తించిన టీచర్‌పై కేసు నమోదైన ఘటన నిజామాబాద్ జిల్లాలో చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళితే.. బర్కత్ పుర ప్రభుత్వ పాఠశాలలో పనిచేస్తున్న ఉపాధ్యాయుడు అరవింద్ పాఠశాలలోని విద్యార్థిని పై అసభ్యంగా ప్రవర్తించాడు. శారీరక, మానసిక వేధింపులకు గురి చేశాడు. అయితే ఈ విషయం ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. ఇదే తరహాలో ఒకరిద్దరూ విద్యార్థినిల పట్ల సదరు ఉపాధ్యాయుడు వ్యవహరించినట్లు ఆరోపణలు ఉన్నాయి. ఈ విషయాన్ని తల్లిదండ్రులకు ఆలస్యంగా చెప్పడంతో వారు తీవ్రంగా స్పందించారు. పాఠశాలకు వెళ్లి ప్రధానోపాధ్యాయుని నిలదీయడమే కాకుండా జరిగిన విషయంపై ఆరా తీశారు. ఉపాధ్యాయుడిని చితకబాదే ప్రయత్నాలు చేశారు. రెండవ టౌన్ పోలీస్ స్టేషన్‌కు వెళ్లి ఫిర్యాదు చేయడంతో కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

ఆర్టీసీ బస్సు ఢీకొని గేదె మృతి



నవతెలంగాణ-మాక్లూర్

మండల కేంద్రంలోని నందిపేట్ వెళ్లే బిటి రోడ్డుపై గేదెకు ఆర్టీసీ బస్సు ఢీకొనడంతో గేదె మృతి చెందిన సంఘటన గురువారం చోటు చేసుకుంది. ఉదయం మంచు కురుస్తున్న సమయంలో నందిపేట్ నుంచి నిజామాబాద్ వస్తున్న ఆర్టీసీ బస్సు గేదెకు ఢీకొనడంతో అక్కడికక్కడే మృతి చెందినట్లు స్థానికులు తెలిపారు. ఈ గేదె మాక్లూర్ గ్రామంలోని మేకల సాగర్ కు చెందినది అని అన్నారు. మృతిచెందిన గేదె రోడ్డుపై ఉండటంతో నందిపేట్ మండలంలోని వెల్మల్ గ్రామంలోని ప్రభుత్వ పాఠశాల అధ్యాపకులు గణతంత్ర దినోత్సవానికి వెళుతూ గేదెకు ఢీ కొన్నారు. ఒక్కరికి తలకు గాయం కాగా, మరొక్కరికి గాయాలు అయ్యాయని స్థానికులు తెలిపారు.

ఇందూరు వైభవాన్ని చాటేలా

కళాభారతి నిర్మాణం

- 50 కోట్ల రూపాయల వ్యయం
- 28న కేటీఆర్‌తో భూమిపూజ
- మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి



కళాభారతి నమూన

నవతెలంగాణ-కంఠేశ్వర్

నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని పాత కలెక్టరేట్ ప్రాంగణంలో నిర్మించ తలపెట్టిన కళాభారతి ఆడిటోరియం తుది నమూనాను గురువారం నాడు ముఖ్యమంత్రి కేసీఆర్ ఎంపిక చేశారని రాష్ట్ర రోడ్లు భవనాలు శాఖ మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి వెల్లడించారు. ఇందూరు వైభవాన్ని చాటేలా ఇక్కడి సాంస్కృతి సాంప్రదాయాలు ఉట్టి పడేలా కళాభారతి నిర్మాణం ఉండబోతుందని మంత్రి తెలిపారు. 50 కోట్ల రూపాయల ఖర్చుతో నిర్మించే ఈ కళాభారతి ఆడిటోరియంను ఈనెల 28న మున్సిపల్, పట్టణాభివృద్ధిశాఖ మంత్రి కేటీఆర్ భూమి పూజ చేయనున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా నిజామాబాద్ జిల్లా ప్రజల పక్షాన, ప్రజాప్రతినిధుల పక్షాన ముఖ్యమంత్రి కేసిఆర్, మంత్రి కేటీఆర్‌కు మంత్రి వేముల ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.

3 వరకు డిగ్రీ మొదటి సెమిస్టర్ ఫీజుగడువు

నవతెలంగాణ-డిచ్‌పల్లి

తెలంగాణ యూనివర్సిటీలో అన్ని అనుబంధ కళాశాలల్లోగల డిగ్రీ కోర్సుకు చెందిన మొదటి సంవత్సరం 1వ సెమిస్టర్ రెగ్యులర్ పరీక్ష ఫీజు గడువు ఫిబ్రవరి 3 వరకు ఉందని తెలంగాణ యూనివర్సిటీ పరీక్షల నియంత్రణాధికారిని ప్రొఫెసర్ డాక్టర్ ఎం. అరుణ షెడ్యూల్ విడుదల చేశారు. ఈ పరీక్షలు ఫిబ్రవరి నెలలో నిర్వహించ తలపెట్టినట్లు ఆమె పేర్కొన్నారు. అంతేగాక వంద రూపాయల ఆలస్య అపరాధ రుసుంతో ఫిబ్రవరి 4 వరకు పరీక్షా ఫీజు చెల్లించవచ్చని ఆమె పేర్కొన్నారు.

6 వరకు పీజీ 3,5 సెమిస్టర్ పరీక్ష

ఫీజు గడువు

తెలంగాణ యూనివర్సిటీ లో అన్ని అనుబంధ కళాశాలల్లోగల పీజీ కోర్సుకు చెందిన ఎంఏ, ఎంఎస్‌సి, ఎం కాం, ఎంబిఎ, ఎంసిఎ, ఎల్ ఎల్ బి, ఎల్‌ఎల్‌ఎం, 5 సంవత్సరాల ఇంటిగ్రేట్ కోర్సులకు చెందిన(ఎపిఈ, పిసిహెచ్), (ఐఎంబిఎ9వ సెమిస్టరు) 3,5వ సెమిస్టర్స్ రెగ్యూలర్ (థి యారీ, ప్రాక్టికల్)పరీక్ష ఫీజు గడువు ఫిబ్రవరి 06 వరకు ఉందని తెలంగాణ యూనివర్సిటీ పరీక్షల నియంత్రణాధికారిని ప్రొఫెసర్ డాక్టర్ ఎం. అరుణ గురువారం షెడ్యూల్ విడుదల చేశారు. ఈ పరీక్షలు ఫిబ్రవరి నెలలో నిర్వహించ తలపెట్టినట్లు ఆమె పేర్కొన్నారు. పరీక్ష ఫీజు ఎంఏ, ఎంఎస్‌డబ్ల్యూ, ఎంకాం, ఎంఎస్సి, 5సంవత్సరాల ఇంటిగ్రేడ్ కోర్సులు చెందిన (ఎపిఈ,) సబ్జెక్‌లకు 500రూపాయలు, ఎంబిఎ, ఐఎంబిఎ, ఎంసిఎ, సబ్జెక్టు లకు 800రూపాయలు, ఎల్ ఎల్ బి, ఎల్ ఎల్ ఎం 5 సంవత్సరాల ఇంటిగ్రేట్ కోర్సులు (ఎపిఈ,) సబ్జెక్టు లకు 600రూపాయలని ఆమె సూచించారు. వంద రూపాయల ఆలస్య అపరాధ రుసుంతో ఫిబ్రవరి 13 వరకు ఫీజు చెల్లించవచ్చని ఆమె పేర్కొన్నారు. పూర్తి వివరాలకు తెలంగాణ యూనివర్సిటి వెబ్ www.telanganauniversity.ac.in అను సందర్శించాలని సూచించారు.

గోదాముల నిర్మాణానికి భూమిపూజ



భూమిపూజ చేస్తున్న నాయకులు

నవతెలంగాణ-నిజామాబాద్‌రూరల్

నిజామాబాద్ రూరల్ మండలం ముత్తకుంట సొసైటీ వారి ఆధ్వర్యంలో కొత్తపేట గ్రామంలో 10 లక్షలతో మందు సంచులు నిల్వ ఉంచే గోదాంకు గురువారం భూమి పూజ చేశారు. సొసైటీ చైర్మన్ పైసా స్వామి ఆధ్వర్యంలో చేపట్టారు. కార్యక్రమంలో సొసైటీ వైస్ చైర్మన్ బాగారెడ్డి, సొసైటీ డైరెక్టర్లు, ముఖ్యఅతిథిగా ఎంపీపీ బానోత్ అనుష ప్రేమ్ నాయక్, సర్పంచ్ బొడిగె లావణ్య ప్రవీణ్ గౌడ్, వైస్ ఎంపీపీ అన్నం సాయిలు, టీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు మీసాల మధుకర్ రావు, ఎస్టీ సెల్ మండల అధ్యక్షులు బానోత్ గోపాల్ నాయక్, ఎస్టీ సెల్ మండల ప్రధాన కార్యదర్శి వసంతరావు నాయక్, పార్టీ ఉపాధ్యక్షులు బొంత సాయిలు, పార్టీ మాజీ గ్రామ శాఖ అధ్యక్షులు జట్టి మొగలయ్య, మాజీ ఎంపిటిసి ఎల్లయ్య, ఉపసర్పంచ్ సుదర్శన్, బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు, వార్డు సభ్యులు, సొసైటీ సీఈవో నంబూద్రి, వంశీ, తదితరులు పాల్గొన్నారు.

చిన్ననాటి నుంచి క్రీడల పట్ల ఆసక్తి పెంచుకోవాలి

ఎండల సౌందర్య

నవతెలంగాణ-కంఠేశ్వర్

చిన్ననాటి నుండి విద్యార్థులు క్రీడల పట్ల ఆసక్తి పెంచుకోవాలని, క్రీడల వల్ల శారీరక, మానసిక వికాసం జరుగుతుందని, నిర్దిష్టమైన గమ్యాన్ని ఏర్పాటు చేసుకొని జీవితంలో ప్రగతి సాధించవచ్చని జాతీయ హాకీ కోచ్ ఎండల సౌందర్య అన్నారు. నిజామాబాద్ నరంలోని ఎల్లమ్మ గుట్టలో గల ఆక్స్‌ఫర్డ్ పాఠశాలలో గణతంత్ర దినోత్సవం కార్యక్రమానికి ఆమె ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. తొలుత జాతీయ జెండా ఎగరవేశారు. ఆర్థికంగా ఎన్ని ఒడుదొడుకులు ఏర్పడినా దీక్షతో తను ఎంచుకున్న హాకీలో అంతర్జాతీయ స్థాయిలో కూడా గుర్తింపు పొందానని, తన తల్లిదండ్రుల ప్రోత్సాహం ఎంతో ఉన్నప్పటికీ, ఆర్థికపరమైనటువంటి ఇబ్బందులు ఉండేవని అన్నారు. చదువుకుంటూ తమ ఏర్పరుచుకున్న గమ్యాన్ని చేరుకోవాలని ఆమె కోరారు. చదువులో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు, గణతంత్ర దినోత్సవ సందర్భంగా నిర్వహించిన వివిధ పోటీల విజేతలకు ఆమె బహుమతి ప్రదానం చేశారు. అనంతరం ఎండల సౌందర్యని పాఠశాల యాజమాన్యం ఘనంగా సన్మానించింది. కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ మామిడాల మోహన్, ప్రధానోపాధ్యాయులు రమణ, గంగాధర్, శ్రీశైలం, స్వప్న, రాజేశ్వరి తదితర ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.



సౌందర్యను సన్మానిస్తున్న స్కూల్ యాజమాన్యం

విద్యార్థులకు నగదు పురస్కారం



విద్యార్థులకు నగదు పురస్కారం

నవతెలంగాణ-నవీపేట్

మండల కేంద్రంలోని బాలుర పాఠశాలలో 2021-22లో పదవ తరగతి పరీక్షలలో ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానంలో నిలిచిన విద్యార్థులకు గురువారం నవదు పురస్కారాన్ని అందజేశారు. వేమూరి కుటుంబ సభ్యులు వేమూరి గాంధీ దాస్ జ్ఞాపకార్థం ఈ కార్యక్రమం చేపట్టారు. నవీపేట్ ఎంపీపీ సంగెం శ్రీనివాస్ చేతుల మీదుగా ఒక్కో విద్యార్థికి 5000 రూపాయలు చొప్పున అందించారు. పదవ తరగతి విద్యార్థులు ఈ సారి మంచి ఫలితాలను సాధించి ఉపాధ్యాయులకు తల్లిదండ్రులకు పేరు తీసుకురావాలని సూచించారు. కార్యక్రమంలో ఎంపీటీసీలు సతీష్, రాధ, ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

వసంత పంచమి సందర్భంగా నోటుబుక్కులు పంపిణీ

నవతెలంగాణ-ఆర్మూర్

వసంత పంచమి పర్వదినం సందర్భంగా పట్టణంలోని శాస్త్రి నగర్ లోగల శ్రీ జ్ఞాన సరస్వతి మాత మందిరంలో మున్సిపల్ కౌన్సిలర్, ప్రముఖ మహిళా న్యాయవాది, లీగల్ ఎయిడ్ కౌన్సిల్ మెంబర్, ఆర్మూర్ కోర్టు బార్ అసోసియేషన్ మాజీ ఉపాధ్యక్షులు సంగీత ఖాందేష్ గురువారం ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో విద్యార్థులకు, పిల్లలకు అక్షరభ్యాసం చేయించి వారికీ పలకలు, నోటు బుక్కులు అందజేశారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు ఖాందేష్ సత్యం, మాడవేటి శ్యామ్, ప్రశాంత్, శ్రీ జ్ఞాన సరస్వతి మందిర సేవా కమిటి సభ్యులు ఎల్లోళ్ల సత్యనారాయణ, వాగ్లే దత్తాద్రి, దానే ప్రవీణ్, చిట్ల సుమన్, వేణు, శివ, రమేశ్, సరస్వతి యూత్ సభ్యులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.



క్షత్రియలో..

వసంత పంచమి, గణతంత్ర దినోత్సవం సందర్భంగా క్షత్రియ కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ లో విద్యాసంస్థల చైర్మన్ అల్జాపూర్ శ్రీనివాస్ జాతీయ జెండాను ఆవిష్క రించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ భారతదేశం ప్రపంచంలోనే ఎంతో వేగంగా పురోగ మిస్తుందని, ఆత్మ నిర్భర్ భారత్ లక్ష్యంతో అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతుందని, నేటి యువత, విద్యార్థులు ఆ లక్ష్యసాధన దిశగా కార్యోన్ము ఖులు కావాలని పిలుపు నిచ్చారు. కార్యక్రమంలో క్షత్రియ విద్యాసంస్థల వైస్ చైర్మన్ లక్ష్మీనారాయణ, ఎంబీఏ హెచ్‌ఓడి డాక్టర్ మాడవేడి సుధాకర్, ఇంజనీరింగ్ హెచ్‌ఓడి లు లక్ష్మణ్, కిరణ్, సుభాష్, పాలిటెక్నిక్ కోఆర్డినేటర్ సుజిత్‌చ ఎన్ సిసి ఆఫీసర్ వెంకటేష్, టీచింగ్, నాన్ టీచింగ్ సిబ్బంది పాల్గొన్నారు.

మునిపల్లిలో బీఆర్ఎస్ పార్టీ బూత్ కమిటీల ఏర్పాటు



నవతెలంగాణ-జక్రాన్‌పల్లి

మండలంలోని మునిపల్లి గ్రామంలో బీఆర్ఎస్ పార్టీ బూత్ కమిటీలను కమిటీ ఏర్పాటు చేసినట్టు మాజీ ఎంపీపీ అనంతరెడ్డిరెడ్డి తెలిపారు. కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా మాజీ ఎంపిపి అనంత్ రెడ్డి, వైస్ ఎంపిపి ముస్కు తిరుపతి రెడ్డి, మండల బీఆర్ఎస్ పార్టీ ఉపాధ్యక్షులు పోగుల భాస్కర్, విజిలెన్స్ కమిటీ సభ్యులు చింతలపల్లి గోపి, బీఆర్ఎస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు క్యాతం రాజారెడ్డి, మునిపల్లి మాజీ సర్పంచ్ గుమ్మర్ల రవి, కార్యవర్గ సభ్యులు భూమరెడ్డి, నరేష్ రెడ్డి, పసుపుల శ్రీను, కొండుక గోపాల్, గైని రమేష్, బాజన్న కార్యకర్తలు పాల్గొన్నారు.

ఉత్తమ సేవకులకు అవార్డుల ప్రదానం



ఉత్తమ అవార్డు అందుకుంటున్న అధికారి

నవతెలంగాణ-సిరికొండ

మండలంలోని పలు శాఖల్లో పని చేస్తున్న అధికారులకు ఉత్తమ సేవకుల అవార్డులు జిల్లా కేంద్రంలో ప్రదానం చేశారు. అటవీశాఖలో ఉత్తమ రేంజ్ అధికారి ఎంవి నాయక్, రావుట్ల బీట్ అధికారిని సునీత, రావుట్ల ఆశ కార్యకర్త రుక్మిణికి ఆయా కార్యాలయాల్లో బహుమతులు ప్రధానం చేశారు. తమకు అప్పగించిన బాధ్యతలను సక్రమంగా నిర్వహించినందుకు ఈ బహుమతులు అందజేసినట్లు వారు తెలిపారు.

పాఠశాలలో సరస్వతి విగ్రహం ప్రతిష్ఠాపన


నవతెలంగాణ-డిచ్‌పల్లి

మండలంలోని ఖిల్లాడిచ్‌పల్లి గ్రామంలో 74వ స్వతంత్ర వేడుకలు, వసంతి పంచమి సందర్భంగా గురువారం అసాది తోట రమేష్, సావిత్రి కుమారుడు చిత్ర కళాకారుడు, ఖిల్లా డిచ్‌పల్లి ఉన్నత పాఠశాలలో చదివిన అసాది తోట రఘువీర్ స్మారకర్థంగా పాఠశాల ఆవరణలో సరస్వతి మాత విగ్రహ నిర్మాణం చేపట్టారు. జాతీయ జండా ఆవిష్కరణ అనంతరం విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమం రఘువీర్ అక్క, బావా తెలంగాణ 7వ బెటాలియన్ ఆర్ఎస్ఐ. కట్ట రవిందర్,రమ్య చేతులమీదుగా ఆవిష్కరణ చేశారు. కార్యక్రమంలో సర్పంచ్ గడ్డం రాధ కృష్ణ రెడ్డి, ఉపసర్పంచ్ అసాది రవీందర్, ప్రధాన ఉపాధ్యాయులు జనార్దన్, ఉపాధ్యాయ సిబంది సంపత్, రాము, ఇస్మాయిల్, విద్యార్థులు, గ్రామస్తులు రఘువీర్ బంధువులు పాల్గొన్నారు.



సరస్వతి విగ్రహా ప్రతిష్ఠాపన చేస్తున్న దృశ్యం

శ్రీకళ్యాణ వెంకటేశ్వర స్వామి రథోత్సవం



కళ్యాణం నిర్వహిస్తున్న పండితులు

నవతెలంగాణ-మెండోర

మండల కేంద్రంలోని శ్రీ కళ్యాణ వెంకటేశ్వర స్వామి ఆలయం 9 వ వార్షికోత్సవంలో భాగంగా గురువారం స్వామివారి కల్యాణ మహోత్సవం , రథోత్సవం నిర్వహించారు. దూర ప్రాంతాల భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చారు. శుక్రవారం అన్నదాన సత్రం ఉంటాయని ఆలయ కమిటీ సభ్యులు, గ్రామ అభివృద్ధి కమిటీ సభ్యులు కోరారు.

మెండోర మండల కేంద్రంలోని శ్రీ కల్యాణ వేంకటేశ్వరస్వామి కల్యాణోత్సవం జాతర లో ఆరెంజ్ ట్రావెల్స్ అధినేత ముత్యాల సునీల్ కుమార్ మండల ప్రజలతో పాటు హాజరయ్యారు. స్వామివారి కల్యాణ మహోత్సవాలలో పాల్గొని స్వామివారి ఆశీర్వాదాలు పొందుకున్నారు. ఆయనతో పాటు సునీల్ యువసేన సభ్యులు పాల్గొన్నారు.

శ్రీసరస్వతి విద్యామందిర్‌లో అక్షరాభ్యాసం

నవతెలంగాణ-భీంగల్

శ్రీ సరస్వతి విద్యా మందిర్ ఉన్నత పాఠశాల భీంగల్‌లో వసంత పంచమి సందర్భంగా అక్షరాభ్యాస కార్యక్రమాన్ని నిర్వహించారు. గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని విద్యార్థులు భీంగల్ వీధుల్లోకి నినాదాలు చేస్తూ ర్యాలీ నిర్వహించారు. అనంతరం పాఠశాల ఆవరణలో జరిగిన అక్షరాభ్యాస కార్యక్రమంలో భీంగల్ పట్టణ, పరిసర గ్రామాల్లోని తల్లిదండ్రులు తమ పిల్లలతో పాల్గొన్నారు. పురోహితులు రాజేంద్రప్రసాద్, యోగేష్ జోషి సామూహిక అక్షరాభ్యాసాన్ని చేయించారు. అక్షరాభ్యాస కార్యక్రమాన్ని పాఠశాల అధ్యక్షులు డాక్టర్ జి బసంత్ రెడ్డి ప్రారంభించారుఈ కార్యక్రమంలో పాఠశాల కమిటీ సభ్యులు కే గంగారం, వి శంకర్, జి.నరసయ్య, పి మనోహర్ గారులు మరియు పాఠశాల ప్రధానాచార్యులు కె. రవికుమార్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.



విద్యార్థినికి ఘన సన్మానం

నవతెలంగాణ-భిక్కనూర్

మండలంలోని జంగంపల్లి గ్రామానికి చెందిన విద్యార్థిని మధుమిత ప్రపంచ జ్ఞాపకశక్తి జూనియర్ విభాగపు పోటీలలో రెండో స్థానం సాధించిన సందర్భంగా గురువారం ఉన్నత పాఠశాల వద్ద గ్రామ సర్పంచ్ నర్సింలు యాదవ్ శాలువా కప్పి ఘనంగా సత్కరించారు. అనంతరం ఆమెకు రూ.5116 నగదు బహుమతిని అందజేశారు. ఈ కార్యక్రమంలో డిసిసిబి డైరెక్టర్ సిద్ధిరాములు, రైతు వేదిక అధ్యక్షుడు పుల్లూరి శివలింగం, గ్రామ అభివృద్ధి కమిటీ అధ్యక్షుడు నారాయణరెడ్డి, బీఆర్ఎస్ పార్టీ గ్రామ అధ్యక్షుడు బాలచంద్రం, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

పశుగణాభివృద్ధి సంస్థ అసిస్టెంట్ డైరెక్టర్ ఆత్మహత్య

- సూసైడ్ నోట్ రాసి బలవన్మరణం

నవతెలంగాణ-కంఠేశ్వర్

పశు గణాభివృద్ధి సంస్థ అసిస్టెంట్ డైరెక్టర్ ఆత్మహత్యకు పాల్పడటం కలకలం రేపింది. నిజామాబాద్ నగరంలోని సారంగాపూర్ డెయిరీ ఫార్మ్ వద్ద గల డిస్ట్రిక్ట్ లైవ్ స్టాక్ డెయిరీ డెవలప్‌మెంట్ శాఖ కార్యాలయంలో ఈ ఘటన చోటుచేసుకుంది. పోలీసుల కథనం ప్రకారం.. హన్మకొండ జిల్లా కేంద్రానికి చెందిన పెద్ద కాసులు శ్రీశైలం(52) గత సంవత్సరం క్రితం వరంగల్ నుంచి నిజామాబాద్‌కు అసిస్టెంట్ డైరెక్టర్‌గా బదిలీపై వచ్చారు.



వివరాలు మెయిన్‌లో..


రెంజల్ : తాడ్‌బిలోలి ప్రైమరీ పాఠశాలలో చిన్నారుల నృత్యాలు


రామారెడ్డి : జాతీయ జెండాను ఎగురవేస్తున్న ఎమ్మార్వో ఆనంద్


రాజంపేట్ : ఆరేపల్లి పాఠశాలల్లో విద్యార్థుల విన్యాసం


పెద్దకొడప్‌గల్ : ప్రజాపరిషత్ కార్యాలయం వద్ద..

ఘనంగా గణతంత్ర వేడుకలు

- జెండావిష్కరించిన అధికారులు, ప్రజాప్రతినిధులు
- పాఠశాలల్లో సాంస్కృతిక కార్యక్రమాలు
- గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు పంపిణీ

ఉమ్మడి నిజామాబాద్ జిల్లాలో గణతంత్ర వేడుకలను గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మండల కేంద్రాల్లో అన్నీ ప్రభుత్వ కార్యాలయాల్లో ఆయా శాఖల అధికారులు జాతీయ జెండాను ఆవిష్కరించి జెండా వందనం చేశారు. ఇక ప్రభుత్వ, ప్రయివేటు పాఠశాలల ఆధ్వర్యంలో ర్యాలీలు చేపట్టి.. పాఠశాలల వద్ద జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. పలు పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందించారు. అలాగే వివిధ పార్టీల నాయకులు, కుల సంఘాల నాయకులు తమ కార్యాలయాల వద్ద జెండాను ఎగురవేశారు.

-నవతెలంగాణ, విలేకరుల బృందం


తాడ్వాయి : రవీంద్ర భారతి పాఠశాలలో వివిధ వేషాధారణల్లో చిన్నారులు



ఎల్లారెడ్డి : ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో జెండా వందనం చేస్తున్న ఎమ్మెల్యే జాజాల సురేందర్


లింగంపేట్ : బీఆర్ఎస్ కార్యాలయం వద్ద..


జుక్కల్ : మండల కేంద్రంలో ర్యాలీ..


నిజామాబాద్ నగరంలోని రామకృష్ణ విద్యానికేతన్‌లో


బోధన్ : తహసీల్దార్ కార్యాలయం వద్ద..


పిట్లం : జెండాను ఎగురవేస్తున్న ఎంపీ బీబీపాటిల్


జుక్కల్ : వజ్రఖండిలో జెండావందనం చేస్తున్న సర్పంచ్


గాంధారిలో..


దోమకొండ : మండల పరిషత్ కార్యాలయం వద్ద జెండావిష్కరిస్తున్న ఎంపీడీఓ


బోధన్ : నృత్యాలు చేస్తున్న విద్యార్థులు

చదువుతోపాటు క్రీడల్లో రాణించాలి

- సర్పంచ్ మీర్జా కలీం బేగ్


నవతెలంగాణ-రెంజల్

విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లో రాణించాలని కందకుర్తి సర్పంచ్ మీర్జా కలిం బేగ్ అన్నారు. గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని విద్యార్థులకు క్రీడా పోటీలు నిర్వహించగా గెలుపొందిన విద్యార్థులకు బహుమతులను అందజేశారు. గణతంత్ర దినోత్సవంలో భాగంగా చిన్నారులు వేసిన వేషధారణ పలువురిని ఆకర్షించింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కందకుర్తి పాఠశాలలో ఉపాధ్యాయుల కొరత తీవ్రంగా ఉందని, జిల్లా విద్యాశాఖ అధికారులకు లిఖితపూర్వకంగా ఫిర్యాదు చేసినట్టు తెలిపారు. కార్యక్రమంలో ఉపసర్పంచ్ దేవోల్ల యోగేష్, నీలా సింగిల్ విండో చైర్మన్ ఇమామ్ బేగ్, ఎస్ఎంసి కమిటీ చైర్మన్, ఉపాధ్యాయులు అంగన్వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

ఆర్‌జీ ఫైనాన్సియల్ సర్వీస్‌ను ప్రారంభించిన పట్టణ సీఐ

నవతెలంగాణ-బోధన్

బోధన్ పట్టణంలో గురువారం ఆర్.జి ఫైనాన్సియల్ సర్వీస్‌ను బోధన్ పట్టణ సీఐ ప్రేమ్‌కుమార్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజల ఆర్థిక అవసరాల నిమిత్తం అన్ని రకాల రుణ సదుపాయం కల్పించాలనే ఉద్దేశంతో ఫైనాన్షియల్ సర్వీస్ నిర్వాహకులు ఈ సర్వీస్‌ను ప్రారంభించడం అభినందనీయమని అన్నారు. ఆర్‌జీ సర్వీస్ సెంటర్ ప్రజల ఆర్థిక అవసరాలు తీరుస్తూ అభివృద్ధి పథంలో ముందుకు సాగాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో ఫైనాన్షియల్ సర్వీసెస్ ఎం.డీ నీరడి రవికుమార్, మోరే గౌతమ్‌కుమార్ పాల్గొన్నారు.


సర్వీసును ప్రారంభిస్తున్న సీఐ

ఎస్ఐని సన్మానించిన సావర్‌గావ్ గ్రామస్తులు



ఎస్ఐని సన్మానిస్తున్న దృశ్యం

నవతెలంగాణ-జుక్కల్

మండలంలోని సావర్‌గావ్ సర్పంచ్ కిషన్ పోవార్ ఆధ్వర్యంలో గ్రామ పెద్దలతో కలిసి కొత్తగా వచ్చిన ఎస్ఐ మురళిని గురువారం సన్మానించారు. ఈ సందర్భంగా ఎస్ఐ మురళి మాట్లాడుతూ.. గ్రామాలలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని, ఒక్క సీసీ కెమెరా వంద మంది పోలీసులతో సమానం అని అన్నారు. సమస్యలుంటే నేరుగా పీఎస్‌కు వచ్చి ఫిర్యాదు చేయాలని, ఆకతాయిలకు, గుట్కా, మట్కా, పేకాట, అక్రమ ఇసుకను అరికట్టేందుకు చర్యలు తీసుకుంటానని తెలిపారు. కార్యక్రమంలో సర్పంచ్, ఉప సర్పంచ్ శంకర్, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో సరస్వతీ విగ్రహ ప్రతిష్ఠాపన

నవతెలంగాణ-భిక్కనూర్

మండలంలోని పెద్దమల్లారెడ్డి గ్రామ ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాల ఆవరణలో గురువారం సరస్వతి విగ్రహాన్ని ప్రతిష్ఠించారు. గ్రామానికి చెందిన భూషని- చంద్రశేఖర్ తమ తల్లిదండ్రులు నాగలక్ష్మి బైరయ్య జ్ఞాపకార్థం సరస్వతి విగ్రహాన్ని ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ లక్ష్మి రాజలింగం, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ హనుమంత్ రెడ్డి, సొసైటీ చైర్మన్ రాజాగౌడ్, ఎంపీటీసీ కోడూరి సాయ గౌడ్, మాజీ ఉపసర్పంచ్ బ్రహ్మచారి నాయకులు సంతోష్, వడ్ల శ్రీనివాస్, ప్రశాంత్ రెడ్డి, వార్డు సభ్యులు పాల్గొన్నారు.

ఉత్తమ విధులకు ప్రశంసాపత్రం..

నవతెలంగాణ-బోధన్

బోధన్ రూరల్ ఎస్ఐగా విధులు నిర్వహిస్తున్న లోకం సందీప్ కుమార్ తన విధి నిర్వహణలో ఫ్రెండ్లీ పోలీసుగా ఉత్తమ సేవలందించిన అధికారిగా గుర్తింపు పొందడంతో గురువారం జిల్లా కలెక్టర్ నారాయణ రెడ్డి చేతుల మీదుగా ప్రశంసాపత్రం అందించారు.

ఆదర్శ పాఠశాలల విద్యార్థులకు మెమొంటోలు అందజేత

నవతెలంగాణ-రెంజల్

మండలంలోని ఆదర్శ పాఠశాల విద్యార్థులకు నిర్వహించిన వివిధ క్రీడా పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు బోధన్ అసెంబ్లీ కన్వీనర్ క్యాతం యోగేష్, ఎస్ఎంసి కమిటీ చైర్మన్ ముమ్మాయి నాగరాజ్ మెమొంటోలను అందజేశారు. జనవరి 26ను పురస్కరించుకొని నిర్వహించిన క్రీడా పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందజేసినట్టు ప్రిన్సిపాల్ బలరాం తెలిపారు. కార్యక్రమంలో వడ్డేపల్లి సర్పంచ్ శ్రీధర్ రెడ్డి, పాఠశాల విద్యా కమిటీ సభ్యులు సిద్ధ సాయిలు, ఇస్మాయిల్ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు బహుమతుల పంపిణీ

నవతెలంగాణ-భిక్కనూర్


బహుమతులు పంపిణీ చేస్తున్న దృశ్యం

మండలంలోని పెద్ద మల్లారెడ్డి గ్రామంలో గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని గత వారం రోజులుగా నిర్వహించిన క్రీడా పోటీలలో విజయం సాధించిన విద్యార్థినీ విద్యార్థులకు ప్రజా ప్రతినిధులు బహుమతులు గురువారం ప్రదానం చేశారు. అంతకుముందు పాఠశాల ఆవరణలో జాతీయ జెండాను ఎగురవేసి జాతీయ గీతాన్ని ఆలపించారు. ఈ కార్యక్రమంలో సింగిల్ విండో సొసైటీ చైర్మన్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ బాలగోని రాజాగౌడ్, ఎంపీటీసీ కోడూరి సాయి గౌడ్, నాయకులు రాజలింగం, చల్మెడ బాబు, గ్రామ వార్డు సభ్యులు, ప్రజా ప్రతినిధులు, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

రాజేశ్వర్‌రావుకు ఉత్తమ బీపీఎం అవార్డు



నవతెలంగాణ-తాడ్వాయి

మండలంలోని కరడ్‌పల్లి బ్రాంచ్ పోస్ట్ మాస్టర్ రాజేశ్వరరావు ఉత్తమ బీపీఎం అవార్డు అందుకున్నారు. బ్రాంచ్ పోస్ట్ ఆఫీస్‌లో సక్రమంగా విధులు నిర్వహిస్తూ, పింఛన్లు సకాలంలో పంపిణీ చేసినందుకు గాను ఆయనకు ఉత్తమ అవార్డు వచ్చిందని తెలిపారు. ఈ సందర్భంగా గ్రామస్తులు రాజేశ్వర్ రావుకు అభినందనలు తెలిపారు.

రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో బహుమతుల వితరణ

నవతెలంగాణ-కామారెడ్డి టౌన్

గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని కామారెడ్డిలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో ఎస్సీ వాడ విద్యార్థులకు ఆటల పోటీలలో గెలిచిన వారికి రోటరీ క్లబ్ కామారెడ్డి తరపున బహుమతులు ప్రదానం చేశారు. అధ్యక్షులు లక్ష్మీ నరసింహులు మాట్లాడుతూ.. విద్యార్థులు ఆటపోటీలలో మంచి ప్రదర్శన కనపరిచి భవిష్యత్తులో మంచి క్రీడాకారులు కావాలని అదేవిధంగా చదువులోనూ శ్రద్ధ చూపి తల్లిదండ్రులకు పేరు తీసుకురావాలని సూచించారు. కార్యక్రమంలో రోటరీ సభ్యులు కృష్ణహరి తదితరులు పాల్గొన్నారు.

చిత్రపటాలకు పాలాభిషేకం

నవతెలంగాణ-రెంజల్

మండలంలోని కందకుర్తి గ్రామానికి సంసాద్‌లో భాగంగా రూ.50 లక్షలు మంజూరు చేసిన మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రెడ్డి, మహమ్మద్ షకీల్ అమీర్ చిత్రపటాలకు కందకుర్తి సర్పంచ్ మీర్జా కలీం బెగ్, నీలా సింగిల్ విండో చైర్మన్ ఇమామ్ బేగ్, ఉప సర్పంచ్ దేవుళ్ళ యోగేష్ పాలాభిషేకం చేశారు. తమ గ్రామంలో మిగిలిపోయిన సీసీ రోడ్లను ఈ నిధులతో పూర్తి చేయనున్నట్టు ఆయన పేర్కొన్నారు.

నవతెలంగాణ
నిజామాబాద్-కామారెడ్డి 4
శుక్రవారం 27 జనవరి 2023

అనారోగ్యంతో మహిళ ఆత్మహత్య

నవతెలంగాణ-డిచ్‌పల్లి

అనారోగ్యంతో బాధపడుతున్న మహిళ ఆత్మహత్యకు పాల్పడింది. డిచ్‌పల్లి పోలీస్ స్టేషన్ పరిధిలోని ఘనపూర్ గ్రామానికి చెందిన కర్జూరం పోసాని (55) బీడీలు చేస్తు ఉండేది. కొంత కాలంగా అనారోగ్యంతో బాధపడుతోంది. అవస్థను భరించలేక గురువారం తన ఇంట్లోని దూలానికి ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకుందనిఎస్ఐ కచ్చాకాయల గణేష్ తెలిపారు. మృతురాలి కొడుకు సాయికుమార్ తన ఫిర్యాదు ఇవ్వగా కేసు నమోదు చేసినట్టు చెప్పారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం జిల్లా కేంద్రంలోని మార్చురీకి తరలించినట్లు ఎస్ఐ తెలిపారు.

వసంత పంచమి సందర్భంగా ఘనంగా పూజలు

నవతెలంగాణ-సిరికొండ

మండలంలోని హుస్సేన్ నగర్ గ్రామంలో శ్రీ మహా జ్ఞాన సరస్వతి దేవాలయంలో వసంత పంచమిని ఘనంగా నిర్వహించారు. ఆలయ అర్చకులు తేజశ్రీప్రమోద్ మాట్లాడుతూ.... వసంత పంచమి సందర్భంగా అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి అక్షరాభ్యాసాలు చేయడం జరిగిందని తెలిపారు, వచ్చేనెల ఫిబ్రవరి 5న శ్రీ మహా జ్ఞాన సరస్వతి దేవాలయంలో యజ్ఞ హెూమం, జాతర, సాయంత్రకాలంలో రథోత్సవం జరుగుతుందని అన్నారు. భక్తులు అధిక సంఖ్యలో వచ్చి విజయవంతం చేయాలని కోరారు.

మువ్వన్నెల జెండా రెపరెపలు

- రెపరెపలాడిన జా తీయ జెండాలు
- విద్యార్థులతో ర్యాలీలు, సాంస్కృతిక కార్యక్రమాలు

గణతంత్ర దినోత్సవం సందర్భంగా ప్రభుత్వ కార్యాలయాలు, పార్టీ కార్యాలయాలు, పాఠశాలలు, స్వచ్ఛందసంస్థలు, పలుయూనియన్ల, ఆస్పత్రులు, సహకార సంఘాల్లో జాతీయ జెండాలను ఎగురవేశారు. రాజ్యాంగం గురించి వివరించారు. విద్యార్థులతో ర్యాలీలు నిర్వహించారు. ఈసందర్భంగా పలువురు అధికారులకు ఉత్తమ అవార్డులను అందజేశారు. విద్యార్థులు సాంస్కృతిక కార్యక్రమాలతో అలరించారు. ఆటపాటల్లో ప్రతిభ కనబర్చినవారికి బహుమతులు అందజేశారు.

నవతెలంగాణ-విలేకరుల బృందం



మోపాల్ ఎంపీడీవో కార్యాలయంలో జెండావందనం



నిజామాబాద్‌సిటీ : బ్రిలియంట్ స్కూల్లో..



కంఠేశ్వర్ :హోవర్డ్ పాఠశాలలో..



మాక్లూర్‌లో..



డిచ్‌పల్లి : బెటాలియన్‌లో జెండాఎగురవేస్తున్న దృశ్యం



మోర్తాడ్ ఎంపీడీవో కార్యాలయంలో



కంఠేశ్వర్ : డాక్టర్స్ ఆధ్వర్యంలో



నిజామాబాద్‌సిటీ
జాతీయ జెండాతో చిన్నారి



జక్రాన్‌పల్లి : మానసిక వికలాంగుల పాఠశాలలో..



కమ్మర్‌పల్లిలో బీఆర్ఎస్ పార్టీ కార్యాలయం వద్ద



నిజామాబాద్ రూరల్ : జెండావిష్కరణలో పాల్గొన్న ఎంపీడీవో, ఎంపీపీ, తదితరులు



నందిపేట్ మండలంలోని ప్రయివేటు పాఠశాలలో..



కంఠేశ్వర్ : సీఐటీయూ ఆధ్వర్యంలో..



మెండోర : చాకిర్యాల్‌లో..



ధర్పల్లిలో..



బాల్కొండలోని శాంభవి హైస్కూల్లో విద్యార్థులకు బహుమతులు ప్రదానం చేసిన యాజమాన్యం



కంఠేశ్వర్ : బార్దాన్ వర్కర్స్ ఆధ్వర్యంలో..



ఆర్మూర్ పీఏసీఎస్ పీఠిలో..

ఆర్మూర్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో

తలకిందులుగా జెండా ఆవిష్కరణ

నవతెలంగాణ-ఆర్మూర్

పట్టణ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో గణతంత్ర దినోత్సవం సందర్భంగా గురువారం జెండా ఆవిష్కరణలో అపశృతి నెలకొంది. జడ్పిటిసి మెట్టు సంతోష్ జాతీయ జెండాను తలకిందులుగా ఆవిష్కరించారు. వెంటనే ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఇతర ప్రజా ప్రతినిధులు, నాయకులు జెండా తలకిందులుగా ఉన్న విషయాన్ని చెప్పడంతో కిందికి దించి సరి చేశారు. క్యాంపు కార్యాలయ సిబ్బంది, నాయకుల నిర్లక్ష్యంతో గణతంత్ర వేడుకలలో జాతీయ జెండా తలకిందులుగా ఎగురవేయటం ఏమిటని ప్రజలు విస్మయం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ పండిత్ వినీత పవన్, టిఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు పూజ నరేందర్, కౌన్సిలర్లు, తదితరులు పాల్గొన్నారు.



పేదింటి ఆడబిడ్డలకు.. కల్యాణలక్ష్మి

- బాజిరెడ్డి జగన్ మోహన్

నవతెలంగాణ-ధర్పల్లి

రాష్ట్రంలోని నిరుపేద ఆడబిడ్డలకు మేనమామ కట్నం కింద కల్యాణ లక్ష్మి పథకం ద్వారా ఆదుకుంటున్నారని జడ్పీటీసీ బాజిరెడ్డి జగన్ మోహన్ అన్నారు. గురువారం మండలకేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయంలో లబ్ధిదారులకు కల్యాణలక్ష్మి, సీఎంఆర్ఎఫ్ చెక్కులను పంపిణి చేశారు. కార్యక్రమంలో ఎంపీపీ నల్ల సారిక హన్మంత్ రెడ్డి, తహసీల్దార్ గంగ సాగర్,మండల అధ్యక్షుడు మహిపాల్ యాదవ్, సర్పంచ్ ఆర్మూర్ పెద్ద బాల్ రాజ్, రాజ్ పాల్, సొసైటీ చైర్మెన్ మల్లికార్జున్, అబ్దుల్ మజీద్, సుభాష్, తదితరులు పాల్గొన్నారు.

ఆర్యవైశ్య కమ్యూనిటీ భవనం ప్రారంభించిన జడ్పీటీసీ

మండలకేంద్రంలోని ఆర్యవైశ్య సంఘ భవనానికి ఇటీవల రూరల్ ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్ అందించిన 5 లక్షల నిధులతో నూతనంగా నిర్మించగా గురువారం జెడ్పిటిసి బాజిరెడ్డి జగన్ ప్రారంభించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలకేంద్రంలోని ఆర్యవైశ్యులకు సంఘ భవనం లేక ఇబ్బందులు కలుగుతున్నాయని తెలుపగా అప్పటికప్పుడు ఎమ్మెల్యే నిధులు అందించారని అన్నారు. ఆర్యవైశ్యులు అందరు కలిసి మెలసి సంఘాన్ని బాలపరుచుకోవాలని, ఇబ్బందులు ఏమైనా ఉంటె తనదృష్టికి తెచ్చినట్లైతే ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లి పరిష్కరిస్తానని అన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ నల్ల సారిక హన్మంత్ రెడ్డి, మహిపాల్ యాదవ్,సుభాష్,మల్లికార్జున్,దారావత్ గోపాల్ నాయక్, రాజేష్ నాయక్,లింబియా నాయక్,ఆర్యవైశ్యులు సిద్దేశ్వర్, నూకల రాజయ్య, ప్రసాద్, శేఖర్, గంగాబాపు, గణేష్, రవి, రాజు, తదితరులు పాల్గొన్నారు.



కల్యాణలక్ష్మి చెక్కులు అందజేస్తున్న బాజిరెడ్డి జగన్